# సైంటిస్ట్ షాడో



మధుబాబు

# సైంటిస్ట్ షాడో

(షాడో స్పై థ్రిల్లర్)

రచన

మధుబాబు

© Author

© Madhu Baabu

This digital book is published by -

కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

All rights reserved.

No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.

# సైంటిస్ట్ షాడో

సాయంకాలం నాలుగు గంటల సమయం...

ఎగసిపడుతున్న అలలమీద వుయ్యాలలూగుతూ ప్రయాణిస్తున్నది "చాంద్ బీబీ". పాకిస్థాన్ షిప్పింగ్ కార్పోరేషన్ వారి ఓడ అది, సింగపూర్ నుంచి కరాచీ పోతున్నది. పగలంతా కాబిన్స్‌లో వుండిపోయిన ప్రయాణికులు ఒకరొకరుగా డెక్ మీదికి వస్తున్నారు.

డెక్ మీద వున్న లౌడ్ స్పీకర్ - మృదు మధురమైన సంగీతాన్ని వినిపిస్తోంది. జంటలు జంటలుగా, గుంపులు గుంపులుగా నిలబడి ఆ సాయం సమయాన్ని ఎంజాయ్ చేస్తున్నారు ప్రయాణీకులు.

ఒకరిద్దరు ప్రయాణీకులు అతన్ని చూసి నవ్వి ముందుకు పోయారు. సమాధానంగా కుడిచేతిని మాత్రం జేబులో నుంచి బయటికి తీసి స్టయిల్‌గా విష్ చేశాడు షాడో.

పది నిమిషాల తరువాత షాడో నిరీక్షణ ఫలించింది.

కింద వున్న ఫస్ట్ క్లాస్ ఎయిర్ కండిషన్డు కాబిన్స్‌లో నుంచి ఒక భువనైక మోహిని డెక్ మీదికి వచ్చింది.

గ్రీన్ కలర్ షిఫాన్ శారీ కట్టుకొని వున్నదామె. నలుపురంగు జాకెట్టు వేసుకున్నది. నల్లటి తల వెంట్రుకలను పెద్ద ముడి చుట్టుకొని రెండు

ప్లాస్టిక్ రోజా పూలతో అలకరించుకుంది. గులాబిరంగు లిప్‌స్టిక్, ఆమె పెదిమలకు విపరీతమైన ఆకర్షణను కలిగిస్తున్నది.

టైట్‌గా వున్న జాకెట్‌లో నుంచి బయటకు తొంగిచూస్తున్న బలమైన వక్షోజాలు చూసే వారి గుండెల్లో చెప్పరాని గుబులును రేకెత్తిస్తున్నాయి.

ఆమె పేరు షబ్నమ్. అణు శాస్త్రంలో అందెవేసిన చేయి అని పేరు తెచ్చుకొన్న సైంటిస్ట్ షేక్ ముస్తాఫా ప్రియురాలు.

కరాచీకి వందమైళ్ళ దూరంలో వున్న పాకిస్థాన్ ఆటమిక్ రీసెర్చి సెంటర్‌లో పనిచేస్తున్నాడు ముస్తాఫా. అతన్ని కలుసుకోవటానికి పోతున్నదామె.

షబ్నమ్ వెనుకగా అరవై సంవత్సరాల వృద్ధురాలు వచ్చింది. ముస్తాఫా మేనత్త ఆమె. షబ్నమ్‌కి కాపలా.

ఎవరూ చూడకుండా పాంటు జేబులో వున్న ఎడమ చేతిని బయటకు తీశాడు షాడో, మిగలపండిన అరటిపండు ఉంది ఆ చేతిలో.

అతని ముందు నుంచి అవతలకు పోయింది షబ్నమ్. కనీసం కనురెప్పలు కదిల్చి కూడా చూడలేదు.

చల్లగా అరటి పండును కిందపడవేశాడు షాడో.

షబ్నమ్‌కి కాపలాగా వస్తున్న వృద్ధురాలు అతని ముందుకు వచ్చింది.

అతి సున్నితంగా అరటిపండును ఎడమకాలితో తన్నాడు. నిశబ్దంగా దొర్లుకుంటూ వృద్ధురాలి దోవకు అడ్డువెళ్ళందది.

దిక్కులు చూస్తూ నడుస్తున్నాదామె. కొత్తగా కొన్న లెదర్ శాండిల్స్ ధరించివుంది. అరటిపండు మీద అడుగు పడగానే స్లిప్ అయింది. “బాప్ రే.... బాప్ ” అని అరుస్తూ వెల్లికిలా పడిపోయింది.

ముందుపోతున్న షబ్నమ్ గిరుక్కున వెనుతిరిగింది.

ఆమె కంటే ముందు కదిలాడు షాడో, చటుక్కున పోయి వృద్ధురాలిని లేవతీశాడు.

"దెబ్బ తగిలిందా? బాధగా వుందా? నాగరికత తెలియని రాస్కెల్ ఎవరో డెక్ మీద అరటిపండును పడేశాడు. ఫికర్ మత్ కరో మాతాజీ. మై డాక్టర్ కూ లే కర్ ఆవుంగా ” అంటూ ఆమెను దగ్గరలో వున్న ఒక కుర్చీలో కూర్చోపెట్టాడు. వృద్ధురాలి నడుముకు మంచి దెబ్బ తగిలింది. బాధతో ఆమె ముఖం వికారంగా తయారయింది.

గబగబా డెక్ మీదే వున్న డిస్పెన్సరీకి పరిగెత్తాడు షాడో. డాక్టర్‌ని వెంటబెట్టుకు వచ్చాడు.

"కాబిన్‌కు తీసుకుపోదాం, యీామె రెండు రోజుల దాకా బెడ్ మీది నుంచి లేవకూడదు" అన్నాడు డాక్టర్.

ఆ మాట వినటమే తడవుగా వృద్ధురాలిని చేతులమీద ఎత్తుకొని ఫస్ట్ క్లాస్ కాబిన్స్ వున్న దిశకు అడుగులు వేశాడు షాడో.

షబ్నమ్ మాట్లాడటానికి అవకాశమే లభించలేదు. ఆమె అక్కడ లేనట్టే ప్రవర్తించాడు షాడో.

కాబిన్‌లో వున్న బెడ్ మీద వృద్ధురాలిని పడుకోబెట్టి తలగడలు సరిచేశాడు .

డాక్టర్ వెంటవెళ్ళి, అతను యిచ్చిన ఆయింట్‌మెంట్లూ టాబిలెట్లు తీసుకువచ్చి వృద్ధురాలికి యిచ్చాడు.

కృతజ్ఞతా పూర్వకంగా చూసిందామె.

"బేటా! నీకు ఎలా కృతజ్ఞతలు తెలియపరుచుకోవాలో అర్థం కావటం లేదు. కన్న కొడుకు యీ సమయంలో దగ్గరవున్నా, యింత యిదిగా నాకు సేవలు చేయడు. జీతే రహో బేటా. అల్లా నిన్ను అనుక్షణం కాపాడుతూ వుంటాడు. " అన్నది.

ముఖమాట పడిపోయాడు షాడో. సిగ్గుతో మెలికలు తిరిగిపోయాడు.

"మనిషిని మనిషి ఆదుకోపోతే ఎలా మాతాజీ? యీ కాస్త పనికే మీరు అలాంటి మాటలు వాడటం నాకు సిగ్గు కలిగిస్తోంది ." అన్నాడు.

అంతా చూస్తూనే వుంది షబ్నమ్. కాని ఆమెలో ఎటువంటి చలనమూ రాలేదు.

కను చివరలనుంచి ఆమెను గమనిస్తూ, వృద్ధురాలి వద్ద శెలవు తీసుకొని డెక్ మీదికి వచ్చాడు షాడో.

చీకటి పడింది. ఆకాశమంతా నక్షత్రాలతో నిండివుంది. చల్లటిగాలి తెరలు తెరలుగా వీస్తోంది.

నీటిని చీల్చుకుంటూ వేగంగా ప్రయాణిస్తున్నది చాంద్ బీబీ... మరో మూడు రోజుల్లో కరాచీని చేరుకుంటుంది.

మూడు రోజులు !!!

సిగిరెట్ వెలిగించుకొని పొగను గుండెలనిండా పీల్చుకుంటూ ఒక కుర్చీలో చేరబడ్డాడు షాడో.

మూడు రోజుల్లో షబ్నమ్‌ని వశపరుచుకోవాలి. కరాచీ పట్టణాన్ని సమీపించే లోపు ఆ పని జరిగిపోవాలి. అందులో ఫెయిల్ అవటం అంటూ జరిగితే... తను వచ్చిన పని అట్టర్ ఫెయిల్యూర్.

తను వచ్చిన పని ఫెయిల్యూర్ అయితే... నెల రోజుల్లో పాకిస్థాన్ భారతదేశం మీద యుద్ధం ప్రకటిస్తుంది. ఆ యుద్ధం ప్రకటించడం అంటూ జరిగితే విజయలక్ష్మి ఈసారి పాకిస్థాన్‌నే వరించి తీరుతుంది.

ఎన్నో రోజులు జరుగదా యుద్ధం... మొదలు పెట్టిన మూడు గంటల్లో ముగిసిపోతుంది.

ప్రపంచంలో యింతవరకూ ఎవరూ కనిపెట్టని భయంకరమైన అణుబాంబుల్ని ప్రయోగిస్తుంది పాకిస్థాన్. భారతదేశాన్ని భస్మీపటలం చేస్తుంది.

సిగిరెట్‌ని అవతలకు విసిరి మరో ఫ్రష్ సిగిరెట్‌ని వెలిగించాడు షాడో.

అప్రయత్నంగా అతని ఆలోచనలు రెండు రోజులు వెనక్కు మళ్ళాయి. సరిగ్గా... రాత్రి మూడు గంటలు అయింది ఆ రోజు... ప్లాజాలో సెకండ్ షో సినిమాకు పోయి రోడ్డు పక్కన వున్న ఒక కాకా హోటల్లో టిఫిన్ తీసుకోని మెల్లిగా యింటికి వచ్చారు తను - బిందు.

ఇంటి ముందు కులకర్ణిగారి వైట్ అంబాసిడర్ ఆగి వుంది. డ్రయివర్ చంద్ర గేటు పక్కనే కూర్చుని కునికిపాట్లు పడుతున్నాడు.

"సార్... బాస్ మిమ్మల్ని వెంటపెట్టుకు రమ్మన్నారు" అన్నాడు తన్ను చూడగానే.

**End of Preview.**

**Rest of the book can be read @**

[http://kinige.com/kbook.php?id=1198](http://kinige.com/kbook.php?id=1198)

* * *

**Read other books of Madhubabu @**

[http://kinige.com/kbrowse.php?via=author&id=20](http://kinige.com/kbrowse.php?via=author&id=20)